# ఓటర్ల జాబితా ఫిర్యాదులపై చర్యలు

- ఓటరు నమోదు పరిశీలకులు ఎ.బాబు
- స్వచ్ఛీకరణ సమగ్రంగా జరగాలి
- పలు రాజకీయ పార్టీల విజ్ఞప్తి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఓటర్ల జాబితాలో లోపాలు ఉన్నట్లు నిర్దిష్ట ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవాలని ఓటరు నమోదు జిల్లా పరిశీలకులు ఎ.బాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓటరు నమోదు అధికారులు, సహాయ అధికారులు, పలు రాజకీయ పార్టీలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు తక్కువగా ఉందని, మరోసారి పరిశీలించి ఓటర్ల నమోదుకు దృష్టిసారించాలని ఆదేశించారు. బూత్ స్థాయిలో సమీక్షించి ఓటర్లను తొలగించాలని చెప్పారు. ఏ పోలింగ్ స్టేషన్లలో ఎక్కువ తొలగింపు చేశారని, ఎంతమందిని చేర్పులు చేశారని, ఎంతమందిని తొలగించారనే వాటి వివరాలను నియోజకవర్గాల వారీగా పరిశీలకులు సమీక్షించారు. అధికంగా తొలగింపులు, చేర్పులు చేసిన బూత్‌ల్లో మొత్తం ఓటర్లు నిష్పత్తి చూడాలని కలెక్టర్ చెప్పారు. ఫారం-6 ఎన్ని రిజెక్ట్ చేశారని, ఆధార్ ఫొటో అప్‌డేషన్లపై పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, బూత్‌స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. వచ్చే సమావేశం నాటికి తొలగింపులు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమంలో 18 ఏళ్లు దాటిన 11,357 మంది యువతీ యువకులను ఓటర్లుగా చేర్చామని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చెప్పారు.

**జాబితా స్వచ్ఛీకరణ సమగ్రంగా చేపట్టాలి**

ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ సమగ్రంగా చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి డూప్లికేట్ ఓటర్లు, రిజెక్ట్ దరఖాస్తులను మరోసారి పరిశీలించాలన్నారు. పొందూరు మండలంలో ఓటర్ల నమోదుపై, తొలగింపులు, డూప్లికేట్లపై పరిశీలకులు వివరించారు. ఆమదాలవలస, శ్రీకాకుళం మున్సిపాలిటీ ప్రాంతాల్లో జనాభాకు, ఓటర్ల సంఖ్య వ్యత్యాసం చాలా తక్కువగా ఉందన్నారు. వలస వెళ్లిపోయిన వారు, మరణించిన వారి పేర్లు సైతం జాబితాలో ఉన్నాయన్నారు. పరిశీలకులు ఎ.బాబు మాట్లాడుతూ కచ్చితమైన సమాచారం ఇస్తే డూప్లికేట్‌లను పరిశీలిస్తామని స్పష్టం చేశారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బూత్‌ల వారీగా జాబితా అందజేయాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి, నియోజకవర్గ స్థాయి ఓటరు నమోదు అధికారులు ఎ. రాజేశ్వరి, జి.జయదేవి, సీతారామ్మూర్తి, బి.శాంతి, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, టిడిపి నాయకులు పి.ఎం.జె బాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఓటరు నమోదు పరిశీలకులు బాబు

# నిధులున్నా నీరసమే...

- సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పన కేటాయింపు
- పనుల గుర్తింపు, ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం
- 732 సచివాలయాలకు గానూ 202 నుంచే ప్రతిపాదనలు
- 'గడప గడప' వెనుకంజకు ప్రజాప్రతినిధులే కారణం

**గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ఎంత వేగంగా పూర్తి చేయగలిగితే గ్రామాలు, పట్టణాల్లో నెలకొన్న సమస్యలు అంత త్వరగా పరిష్కారమవుతాయి. ఈ విషయం మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలిసినా ఇతర కార్యక్రమాల హడావుడిలో వాటిని విస్మరిస్తున్నారు. దీంతో నిధులున్నా, వాటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు వార్డులు, సచివాలయాల పరిధిలో గడప గడపకు తిరుగుతున్న మేరకు పనుల గుర్తింపులోనూ జాప్యం చోటుచేసుకుంటోంది. ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన పనులపై మండల స్థాయిలో తీర్మానం చేసి పంపడంలో చేస్తున్న జాప్యం, పనులు మందకొడిగా సాగడానికి దారితీస్తోంది.**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

గోతులమయమైన నౌపడ - సంతబొమ్మాళి రహదారి నుంచి సీతారాంపురం వెళ్లే రహదారి (ఫైల్)

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు, అందిస్తున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఇంటినీ ఎమ్మెల్యేలు సందర్శించేలా ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఈ ఏడాది మే 11వ తేదీన ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని అన్ని ఇళ్లకూ వెళ్లాలని ప్రజాప్రతినిధులను ఆదేశించింది. ఇందులో భాగంగా వారు పర్యటించిన ప్రాంతాల్లో మౌలిక వసతులు, కనీస సౌకర్యాల కోసం, ప్రజల నుంచి వచ్చే వినతుల కోసం సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పన కేటాయిస్తూ ఆగస్టు 17న జిఒ నంబరు 123ను విడుదల చేసింది. పనుల గుర్తింపు, మంజూరు, నిర్వహణ, పర్యవేక్షణపై ప్రత్యేక మార్గదర్శకాలను వెలువరించింది. ప్రతి ఎమ్మెల్యే నెలలో ఆరు పర్యాయాలు సచివాలయాలను సందర్శించాలని, ప్రతి సచివాలయానికీ రెండుసార్లు వెళ్లాలని సూచించినా, అన్ని నియోజకవర్గాల్లో అది అమలు కావడం లేదు. సచివాలయంలో అవసరమైన పనుల గుర్తింపు, పారిశుధ్యం, మరమ్మతుల నిర్వహణ పనులు సంబంధిత సచివాలయాలు కొంత పరిష్కరిస్తున్నా, ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన పనులు మాత్రం అడుగుపడడం లేదు.

**'గడపగడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యేలు సందర్శించిన సచివాలయాల వివరాలు**

| నియోజకవర్గం | సందర్శించాల్సిన సచివాలయాలు | సందర్శించిన సచివాలయాలు |
|---|---|---|
| పలాస | 88 | 36 |
| ఆమదాలవలస | 87 | 24 |
| శ్రీకాకుళం | 94 | 47 |
| నరసన్నపేట | 91 | 32 |
| టెక్కలి | 89 | 14 |
| పాతపట్నం | 91 | 45 |
| ఇచ్ఛాపురం | 94 | 40 |
| ఎచ్చెర్ల | 98 | 40 |

**202 సచివాలయాల నుంచే ప్రతిపాదనలు**

సచివాలయంలో గుర్తించిన పని విలువ కనిష్ఠంగా రూ.లక్ష నుంచి గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు ఉండాలని ఆదేశించింది. సచివాలయానికి కేటాయించిన నిధులతో తాగునీటి సరఫరా, రోడ్లు, కాలువలు, విద్యుత్ సరఫరా, ఇతర రకాల పనులను చేపట్టేందుకు అవకాశం ఉంది. ఒక సచివాలయం పరిధిలోని అన్ని ఇళ్లనూ సందర్శించిన తర్వాతే పనులకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాల్సి ఉంటుంది. ఈ అంశంపై ప్రజాప్రతినిధుల సందర్శనపై ఆధారపడి ఉంటుంది. జిల్లాలో 732 సచివాలయాలు ఉండగా, అందరూ కలిపి 278 సచివాలయాలనే సందర్శించారు. వీటిలో 202 సచివాలయాల నుంచి 1167 పనులకు సంబంధించి మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయి. మండలాల నుంచి వచ్చిన ప్రతిపాదనల్లో 981 పనులకు రూ.34.35 కోట్లకు మంజూరు ఇచ్చారు.

**చేపట్టిన పనుల మేరకు నిధుల మంజూరు**

ప్రభుత్వం మంజూరు చేసిన పనుల మేరకు నిధులను మంజూరు చేస్తోంది. ఇప్పటి వరకు మొత్తం రూ.24.75 కోట్లను విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న పనులకు రూ.21.22 కోట్లు కేటాయించగా, అర్బన్ ప్రాంతాల్లోని పనులకు రూ.3.53 కోట్లను విడుదల చేసింది.

**పనులు కార్యరూపం దాల్చేలా చర్యలు**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండలాలు, మున్సిపాల్టీల నుంచి వచ్చిన ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపిస్తున్నాం. ప్రభుత్వం వాటిని పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న పనులకు మంజూరు ఉత్తర్వులను జారీ చేస్తోంది. పనుల గుర్తింపు, తీర్మానాలు చేసి పంపడానికి కొంత సమయం పడుతోంది. మండలం, అర్బన్ ప్రాంతాల్లో గుర్తించిన పనుల ప్రతిపాదనలను వెంటనే పంపేలా మోనటరింగ్ చేస్తున్నాం.

**- వి.ఎస్.ఎస్ లక్ష్మీప్రసన్న, ముఖ్య ప్రణాళికా అధికారి**

# విజయవాడకు కొత్త సూపర్ లగ్జరీ బస్సు

**ప్రారంభించిన జోనల్ చైర్‌పర్సన్ బంగారమ్మ**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం నుంచి విజయవాడకు వెళ్లే కొత్త సూపర్ లగ్జరీ బస్సును స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ ప్రాంగణంలో ఆర్‌టిసి విజయనగరం జోనల్ చైర్‌పర్సన్ జి.బంగారమ్మ జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. దీంతోపాటు మరో ఎక్స్‌ప్రెస్, ఒక అల్ట్రా పల్లెవెలుగు బస్సులనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం ఒకటో డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు ప్రతిరోజూ రాత్రి ఏడు గంటలకు శ్రీకాకుళం నుంచి విజయవాడకు బయలు దేరుతుందన్నారు. శ్రీకాకుళం రెండో డిపో నుంచి పాలకొండకు ఒక ఎక్స్‌ప్రెస్, పాతపట్నానికి అల్ట్రా పల్లెవెలుగు బస్సులు కొత్తగా నడుస్తాయని చెప్పారు. ప్రభుత్వం ప్రజా రవాణాకు అధిక ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి విజయకుమార్, శ్రీకాకుళం-1, 2 డిపో మేనేజర్లు మాధవ్, శర్మ, సహాయ మేనేజర్లు రమేష్, గంగరాజు, స్టేషన్ మేనేజర్ శామ్యూల్, పిఆర్‌ఒ బి.ఎల్.పి రావు, సుమన్, పలు యూనియన్ల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

బస్‌ను ప్రారంభిస్తున్న జోనల్ చైర్‌పర్సన్ బంగారమ్మ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లజపతిరాయ్, వెంకటరావు తదితరులు

# భావితరాలకు మార్గదర్శి పుస్తకాలు

**పూర్వ ఉప కులపతి లజపతిరాయ్**

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పుస్తకాలు భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి హనుమంతు లజపతిరాయ్ అన్నారు. సాహిత్య, సాంస్కృతిక సమాఖ్య టెక్కలి ఆధ్వర్యాన సంస్కృతి సంస్కారం పుస్తకావిష్కరణ, సిక్కోలు కథలు పుస్తక పరిచయ కార్యక్రమాన్ని నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి మూలాలు సంస్కృతి సంస్కారం పుస్తకంలో పుష్కలంగా ఉన్నాయన్నారు. వాటిని మనం నిత్యం పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిక్కోలు కథలు పుస్తకంలో మన జిల్లాకు చెందిన ఆటపాటలతో పాటు జిల్లా అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు సమృద్ధిగా ఉన్నాయని చెప్పారు. ఒక తరం నుంచి మరో తరానికి ఈ కథలు వారధిగా నిలబడతాయని అభివర్ణించారు.

బి.ఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయం ఉప కులపతి, సభాధ్యక్షులు ఎన్.వెంకటరావు మాట్లాడుతూ సంస్కృతి సంస్కారం పుస్తకం సమాజాన్ని ఆలోచింపజేసేలా ఉందని కితాబునిచ్చారు. సంస్కృతి, వారసత్వ సంపద, సంస్కారం వంటివి సమాజం మరచిపోతుందని, వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. 80 ఏళ్ల వయసులోనూ మంచి పుస్తకాలను రాశారని, ఈ పుస్తకం చదివితే విద్యార్థులకు జ్ఞానం, విజ్ఞానం వస్తాయని తెలిపారు. మహిళా విద్యార్థులకు ఈ పుస్తకం చదవడం వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు.

విశ్లేషకులు అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ రచయితలు రాసిన పుస్తకాలను విశ్లేషిస్తూ మనిషి ఎలా జీవించాలో, ప్రేమించాలో, స్వస్తి చెప్పాలో ఈ పుస్తకాల్లో వివరించారని తెలిపారు. ఆచార్య డి.విష్ణుమూర్తి మాట్లాడుతూ మంచి సంస్కారంతోనే మనిషి ఉన్నత స్థానానికి చేరుకోగలడన్నారు. అందుకు ఈ పుస్తకం చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సంస్కతి సంస్కారం పుస్తక రచయిత గుజ్జు వెంకటరెడ్డి, సిక్కోలు కథలు పుస్తక రచయిత ఆచార్య గుజ్జు చెన్నారెడ్డిని దుశ్శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు, రచయితలు గుజ్జు వెంకటరెడ్డి, ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కోర్టు ఉద్యోగాలకు పరీక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జునైద్ అహ్మద్ మౌలానా

హైకోర్టు నిర్వహిస్తున్న స్టెనోగ్రాఫర్ గ్రేడ్-3, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినేర్, రికార్డు అసిస్టెంట్, డ్రైవర్, ప్రాసెస్ సర్వర్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జనవరి రెండో తేదీ వరకు నిర్వహించే పరీక్షలకు ఎచ్చెర్లలోని శివానీ, వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా కేటాయించారు. పరీక్షా సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. పరీక్ష ప్రారంభానికి పావు గంట ముందుగానే గేట్లను మూసివేయనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు హాల్ టిక్కెట్‌తో పాటు ఫొటో క్లారిటీ ఉన్న గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్, కాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. స్టెనోగ్రాఫర్, టైపిస్టు, డ్రైవర్ పోస్టులకు సంబంధించిన అభ్యర్థులు నైపుణ్య పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. మిగిలిన అభ్యర్థులకు ఎటువంటి మౌఖిక పరీక్షలు ఉండవని తెలిపారు. ప్రతిభకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

# పెండింగ్ అలవెన్స్‌లు చెల్లించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పెండింగ్‌లో ఉన్న మూడు నెలల అలవెన్స్‌లు ఎరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలని ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్‌టిసి పిటిడి ఉద్యోగులకు కొత్త పిఆర్‌సి అమలైనప్పట్నుంచీ ఉత్పన్నమవుతున్న సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం బస్టాండ్ వద్ద శ్రీకాకుళం 1, 2 డిపో ఉద్యోగులు మంగళవారం ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఇయు జిల్లా అధ్యక్షులు జి.త్రినాథ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నానాజీ, గౌరవాధ్యక్షులు ఎస్.ఎస్.ఆర్ శర్మ మాట్లాడుతూ పిటిడి ఉద్యోగుల సమస్యలపై నవంబరు 29వ తేదీన యాజమాన్యానికి ఇయు రాష్ట్ర కమిటీ లేఖ ఇచ్చిందని తెలిపారు. నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు. పిటిడి ఉద్యోగులకు అక్టోబరు ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పిఆర్‌సిని ఎమ్‌డి చొరవతో అమలు చేశారని చెప్పారు. ఆ నెల నుంచి ఇప్పటివరకు ఒటి డ్యూటీలకు చెల్లించాల్సిన అలవెన్స్‌లు, నైట్ హాల్ట్, డే అవుట్ అలవెన్స్‌లు ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది అలవెన్స్‌ల చెల్లింపులు చేయలేదన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న మూడు నెలల అలవెన్స్‌లు, ఎరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో 1, 2 డిపో ఇయు కార్యదర్శులు ఎస్.వి రమణ, కె.బాబూరావు, ఇయు నాయకులు జి.బి మూర్తి, బి.ఆర్ కృష్ణ, ఆర్.జి రావుతో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఆర్‌టిసి ఉద్యోగులు

# వైసిపి ప్రభుత్వానిది భిన్నమైన పాలన

**రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు**

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

దేశంలో ఎక్కలేని విధంగా రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం భిన్న పాలన అందిస్తోందని, దీనివల్ల మార్పు సాధ్యమవుతుందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కళ్లేపల్లిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి లేని పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. పాలనా సంస్కరణల్లో మార్పు అనివార్యమని, ఈ మార్పును ప్రజలు గమనించాలన్నారు. కళ్లేపల్లి గ్రామంలో రూ.2.70 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతాక్రమంలో పనులు చేపట్టాలని సూచించారు.

విద్య, వైద్యం రంగాలకు సంబంధించి అనేక మార్పులు వచ్చాయన్నారు. దళారీ వ్యవస్థ పోయిందని, ప్రజలకు ఏ పని కావాలన్నా నేరుగా సచివాలయానికి వెళ్లి చేయించుకోవచ్చన్నారు. పేదలందరికీ ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ధాన్యం ధరలు నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వమని, రైతులకు గిట్టుబాటు ధర లేదన్న కారణంతో ముఖ్యమంత్రి జగన్ పెట్టుబడి సాయం అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకే అందిస్తున్నామని తెలిపారు.

**ఆరోపణలు ఎవరైనా నిరూపించగలరా?**

తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, తాను అవినీతి చేశానని ఎవరైనా నిరూపించగలరా అని ప్రశ్నించారు. 40 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో సెంటు భూమిని లంచంగా తీసుకున్నానని ఎవరైనా నిరూపించగలరా అని ప్రశ్నించారు. టిడిపి చేస్తున్న ఆరోపణలు, వారి అనుకూల పత్రికల్లో వచ్చే రాతలను ప్రజలు విశ్వసించరని చెప్పారు. జిల్లాలో మచ్చ లేని రాజకీయాలు చేసి ప్రజలకు దగ్గరగా ఉన్నందువల్లే ఆదరిస్తున్నారని తెలిపారు. సంస్కరణలు చేసే వాళ్లు కఠినంగా ఉంటారని, వాటి ఫలితాలు అందిన రోజే వాటి విలువ తెలుస్తుందన్నారు. వ్యవస్థలో మార్పు తీసుకు రావడానికే, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం ద్వారా గౌరవంగా బతకడానికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎంపిపి అంబటి శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి రుప్ప దివ్య, ఎఎంసి చైర్మన్ మూకళ్ల తాతబాబు, సర్పంచ్ గంగు నాగరత్నం, ఎ.శ్రీనివాసరావు, చిట్టి జనార్ధనరావు, మూకళ్ల సుగుణ, గంగు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శాంతికి ప్రతీక క్రిస్మస్

**శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం**

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రేమతత్వాన్ని ప్రపంచానికి అందించిన క్రీస్తు జన్మదినాన్ని విశ్వవ్యాప్తంగా వేడుకగా జరుపుకోవడం ఆనందదాయకమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మనుషుల మధ్య తారతమ్యాలు విడిచి కులమతాలకు అతీతంగా జీవనం సాగించడానికి క్రిస్మస్ స్ఫూర్తినిస్తుందన్నారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యాన మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తోందన్నారు. వారి పండగలు, ఇతర వేడుకలను జరుపుకునేందుకు అవసరమైన కమ్యూనిటీ హాళ్లు, చర్చిల నిర్మాణానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో శాంతా క్లాజ్ గొప్ప సందేశం ఇస్తుందన్నారు.

ఎస్‌పి జి.ఆర్ రాధిక మాట్లాడుతూ అందరూ కోరుకొనేది శాంతి అని అన్నారు. శాంతి కోపాన్ని, ద్వేషాన్ని, అనవసర భేషజాలను తగ్గిస్తుందన్నారు. మతాల పేరుతో కొట్టుకోవడం మూర్ఖత్వమని చెప్పారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో గొప్ప సంతృప్తి ఉంటుందన్నారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి, కేక్‌ను కలెక్టర్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.చంద్రశేఖరరావు, ముస్లిం మైనార్టీ సంస్థ డైరెక్టర్ మహమ్మద్ రఫీ, ఫాస్టర్లు డి.కుమార్, ఎ.నవీన్ కుమార్, రాజు, జాకబ్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, డిఆర్‌డిఎ పీడీ డి.వి విద్యాసాగర్, బిసి కార్పొరేషన్ ఇడి గడెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ జాబ్‌మేళాకు స్పందన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, వికలాంగుల సంక్షేమశాఖ, యూత్ ఫర్ జాబ్స్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళాలో 26 మంది వికలాంగ అభ్యర్థులకు పలు కంపెనీల్లో ఉద్యోగాలు లభించాయి. నగరంలోని నెహ్రూ యువకేంద్రం ఆవరణలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాలో ఏడు ప్రయివేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 112 మంది అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి ఎం.కిరణ్ కుమార్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి జి.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి సాయిశ్రీనివాస్, యూత్ ఫర్ జాబ్స్ కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడి కిరణ్‌కుమార్

# 23న వైసిపి విస్తృతస్థాయి సమావేశం

**శ్రీకాకుళం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఈనెల 23వ తేదీన శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. పార్టీ ముఖ్య శ్రేణులతో కలిసి నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి జిల్లాలోని జెడ్‌పి చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మండల పార్టీల అధ్యక్షులు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కె.రాజేశ్వరరావు, బిసి కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, ఎం.వి పద్మావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ శిమ్మ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Waddi Swathi, W/o Waddi Gopalakrishna, Hindu, age: 35 years, resident of H.No.3-11-57, 58 Karanam Street, Mandasa Mandal, Srikakulam district, A.P. After marriage I have changed my name from SWATHI MOHINI. A, D/o Sairaju Andavarapu (old) to WADDI SWATHI, W/o Waddi Gopalakrishna, this is inform to all public. vide affidavit dated: 19.12.2022 and for all purposes.

ఆక్రమణలకు గురైన రిజర్వు స్థలం

## రిజర్వు స్థలాల్లో ఆక్రమణలు!

### చోద్యం చూస్తున్న అధికారులు

**ప్రజాశక్తి - ఆమదాలవలస**

పురపాలక సంఘ పరిధిలోని లేఅవుట్లలో ఉన్న రిజర్వు స్థలాల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. వీటిని అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోనికి వెళ్తే పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డులో ఉన్న ప్రశాంతినగర్ లేఅవుట్లో 58 ఇళ్ల స్థలాలు ఉన్నాయి. ఇందులో 28 మంది తమ స్థలాల్లో ఇళ్ళను నిర్మించుకొని కొన్ని ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్నారు. అయితే లే అవుట్‌కు అప్రూవల్ రావాలంటే రిజర్వు స్థలాలు విడిచిపెట్టి ప్రభుత్వం ఆమోదం పొందాలి. అయితే ఇప్పుడు కొందరు ఆక్రమణదారులు అక్కడి రిజర్వు స్థలాలను ఆక్రమించేందుకు ప్రొక్లెయినర్‌తో దశలవారీగా స్థలాలను చదును చేయిస్తున్నారు. దీనిని గుర్తించిన స్థానికులు ఇదేమిటి అని ప్రశ్నిస్తే మా ఇష్టం అంటూ తాను సొసైటీ అధ్యక్షుడిని అంటూ ఆక్రమణదారుడు ఎదురు తిరుగుతుండంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. లేఅవుట్ల్లోని రిజర్వు స్థలాలు ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. లేఅవుట్లలో రిజర్వు స్థలాలు ఉంటేనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవిష్యత్‌లో అక్కడ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. రిజర్వు స్థలాల ఆక్రమణలకు మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా అడ్డుకట్ట వేయాలని స్థానికులు ముక్తకంఠంతో అధికారులను కోరుతున్నారు.

## రేపు జిల్లాస్థాయి క్రీడా పోటీలు

**పలాస :** పలాస క్రీడా మైదానంలో గురువారం ఉదయం 7 గంటలకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నామని పిఇటి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.తవిటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా ప్రోత్సాహకులు తమలంపూడి సురేష్‌రెడ్డి జ్ఞాపకార్థం పలాస మైదాన క్రీడా బృందం పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. విజేతలకు జ్ఞాపికలను అంతర్జాతీయ క్రీడాకారుడు బమ్మిడి వెంకటేష్ అందజేస్తారని చెప్పారు. పాఠశాల (బాల బాలికలు), ఓపెన్ కేటగిరీలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. 100, 1500 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్, 4ఇంటు100 రిలే (ఓపెన్, టెన్నికాయిట్ డబుల్స్) హైస్కూల్ స్థాయి బాలబాలికలు, ఓపెన్ మెన్ ఖోఖో, 6 నుంచి 9 తరగతుల బాలబాలికలు (ఒక్కో టీంకు 9మంది మాత్రమే, స్టాండ్ బై లేదు) పోటీకు అర్హులని తెలిపారు.

# విస్తృతంగా 'వన చైతన్యం'

**ప్రజాశక్తి - నరసన్నపేట/పోలాకి**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పోలాకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్‌పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మొక్కలు నాటారు. అక్కడే విద్యార్థులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం పోలాకి మండలం పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు.

నరసన్నపేట మండల పరిషత్ ప్రాంగణంలో ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్‌పిటిసి చింతు రామారావు, వైస్ ఎంపిపి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో కలిసి కృష్ణదాస్ మొక్కలు నాటారు. రెండో రోజు గోపాలపెంటలో మొక్కలు నాటారు. బొరిగివలస గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పొందర, కూరకుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాజాపు హైమవతి, అప్పన్న, డైరెక్టర్ అధికార్ల సాంబమూర్తి, సర్పంచ్, ఎంపిటిసి ప్రతినిధి బగ్గు రమణయ్య, ఉప సర్పంచ్ విష్ణుసాయి శివగణేష్ మొక్కలు నాటారు.

మబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి క్రీడలను ఎమ్మెల్యే కృష్ణదాస్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పోలాకి జెడ్‌పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుందర్రావు మాస్టర్, లక్ష్మణ దాస్ పాల్గొన్నారు. అనంతరం సారవకోటలో మొక్కలు నాటారు.

నందిగాం : మొక్కలు నాటుతున్న ఎంపిపి శ్రీరామ్మూర్తి

సంతబొమ్మాళి : ఆటలను ప్రారంభిస్తున్న నాయకులు

**నందిగాం :** మండలంలోని పెద్దతామరపల్లిలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కొబ్బరి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, సర్పంచ్ ప్రతినిధి తమిరి దేవేంద్రరావు, ఎంపిటిసి సైలాడ లావణ్య, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఎంపిడిఒ హెచ్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

**జలుమూరు:** సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసిపి నాయకులు మండలంలోని చల్లవానిపేట కూడలి నుంచి కొమనాపల్లి కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా పోలాకి జెడ్‌పిటిసి డాక్టర్ కృష్ణచైతన్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, మండల కన్వీనర్ మొజ్జాడ శ్యామలరావు, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ చైర్మన్ పొన్నాన ముసలినాయుడు, పాగోటి రాజప్పలనాయుడు, సర్పంచ్‌లు పైడి విఠల్‌రావు, దామ మన్మథరావు, టి. సతీష్‌కుమార్, సాయి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ తాడేల రాజారావు పాల్గొన్నారు.

**కోటబొమ్మాళి :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకుందామని, మన తరం, మన తరువాత తరం రాబోయే రోజుల్లో సంతోషంగా జీవనం సాగించాలంటే అవకాశం ఉన్న చోట మొక్కలు నాటాలని టెక్కలి అటవిశాఖాధికారి కె.వి.ఎస్. శేఖర్ అన్నారు. మండలంలోని గుంజిలోవలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకరావు, సర్పంచ్ అన్నెపు రామారావులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ప్రజలకు భూ పట్టా పాస్ పుస్తకాలను అందజేశారు.

**శ్రీకాకుళం అర్బన్ :** సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాల అవరణలో ప్రిన్సిపాల్ పి.సురేఖ, విద్యార్థులతో కలిసి నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, తూర్పుకాపు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ శిమ్మ రాజశేఖర్, డాక్టర్ దానేటి శ్రీధర్, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ శిజ్జు మహమ్మద్, పొన్నాడ ఋషి, ఎన్ని ధనుంజయ, మూకళ్ల తాతబాబు, కనపల తేజ పాల్గొన్నారు.

**కొత్తూరు :** సిఎం పుట్టిన రోజు సందర్భంగా గూనభద్రలో నియోజకవర్గ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంపిపి ప్రతినిధి ఎస్.రమేష్, కె.సంజీవురావు, ఎల్.ఇం దిరాం, ఎ.ప్రశాంత్‌కుమార్, చల్లా ధర్మారావు, ఎ.బుచ్చిబాబు, జి.లీలాకృష్ణ, టి.మోహనరావు, పి.వెంకటకృష్ణ, పి.మధు, టి.గోపి, సిహెచ్.మోహనరావు, ఆర్.తిరుపతిరావు, ఎ.అప్పడు, కె.దివాకర్‌లు మొక్కలు నాటారు.

### క్రికెట్ పోటీలు ప్రారంభం

**టెక్కలి :** సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్న వారు గెలుపోటములను సహజంగా స్వీకరించాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. సిఎం జగన్ పుట్టిన వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. నియోజకవర్గ పరిధిలోని టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం మండలాల నుంచి 14 క్రికెట్ టీమ్‌లు పాల్గొన్నాయి. ఒక్కో టీమ్‌కు ఆరు ఓవర్లు చొప్పున పోటీలు నిర్వహించారు. సాయంత్రం వరకు ఉత్సాహపూరిత వాతావరణం మధ్య క్రికెట్ పోటీలు సాగాయి. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంపిపి ఆట్ల సరోజణమ్మ, సర్పంచ్ గుండెల సుజాత, పిఎసిఎస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ, వైసిపి నాయకులు వారణాసి గోవిందు,. సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, జె.మోహన్, కె.కామేశ్వరరావు పాల్గొన్నారు.

సోంపేట : చిన్నారిని చూస్తున్న విజయ

నరసన్నపేట : మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

కోటబొమ్మాళి : మొక్కలు నాటుతున్న శేఖర్, తదితరులు

కొత్తూరు : మొక్కలు నాటుతున్న నాయకులు

**సంతబొమ్మాళి :** సిఎం జన్మదినం సందర్భంగా సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, మ్యూజికల్ చైర్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, వైసిపి మండల అధ్యక్షులు కోత సతీష్, సర్పంచ్‌లు కె.లక్ష్మి, బుడ్డా మోహనరెడ్డి, పరపటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.వీరాస్వామి, దూబ వేణు, శిమ్మ సోమేష, జనార్ధన్, హెచ్‌ఎం కామరాజు పాల్గొన్నారు.

### పళ్లు పంపిణీ

**సోంపేట :** సిఎం జన్మదినం సందర్భంగా సోంపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ పళ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి తడక యశోద, ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, దేవదాస్‌రెడ్డి, నాయకులు మడ్డు రాజారావు, తడక జోగారావు, ఎస్.భాస్కరరావు, ఎను, పంచాయతీ ఇఒ హరికృష్ణ పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

### మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

**ప్రజాశక్తి - ఇచ్ఛాపురం**

ప్రతి స్వయం సహాయక సంఘంలో ఆర్థిక క్రమశిక్షణ ఉంటే అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులతో మంగళవారం సమీక్షించారు. ముందుగా గ్రూప్ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని బ్యాంకు రుణాలు అవసరాలకు వాడుకోవాలన్నారు. రుణాలు తిరిగి చెల్లించేటప్పుడు క్రమం తప్పకుండా చెల్లిస్తే సంఘాల్లో ఎటువంటి సమస్యలు ఉండవని తెలియజేశారు. మహిళా సాధికారత విషయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. లబ్ధిదారులు సక్రమంగా కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా అర్హత కలిగి ఉండి లబ్ధిపొందని వారి వివరాలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. పరిపాలన సౌలభ్యం నిమిత్తం మూడు రాజధానుల ఆవశ్యకతను మహిళ సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో మెప్మా అధికారి జానకిరావు, సిఇఒ బాలరాజు పాల్గొన్నారు.

## రైతుల ఆందోళన

**మందస :** మండలంలోని భైరిసారంగపురం రైతు భరోసా కేంద్రంలో రైతులు వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం మండల అధ్యక్షులు ధర్మారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సచివాలయం వద్ద రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. వారం రోజులుగా రైతుల కళ్లాల్లో ధాన్యం రాశులు ఉన్నాయని, ప్రభుత్వం చెప్పిన విధంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొను గోలు చేయడం లేదని పేర్కొన్నారు. దీంతో కళ్లాల్లో ధాన్యం నిల్వ చేసేందుకు రైతులు ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ప్రభుత్వం ప్రకటిం చిన విధంగా రైతులు దగ్గర ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈయనతో పాటు రైతులు ఎం.ఎం.మాధవరావు, కె.రాఘురామయ్య, పూర్ణచంద్రరావు, కె.కేశవరావు ఉన్నారు.

ఆందోళన చేస్తున్న రైతులు

## ప్రతి గింజా కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న వెంకటరమణ

**ప్రజాశక్తి - కొత్తూరు**

రైతులు పండించే ప్రతి ధాన్యం గింజా ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. స్థానిక కలమట కాంప్లెక్స్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 8 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతులు పండిస్తే... నాలుగు వేలు మెట్రిక్ టన్నలే కొంటామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. గ్రామాల్లో అనివార్య కారణాలు వల్ల రైతులు ఈ-క్రాప్ చేయలేదని, వారి వద్ద నుంచీ ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. మాతలలో అప్పలనాయుడు అనే రైతు ఇటీవల మృతి చెందారని, దీంతో కుటుంబ సభ్యులు అందుబాటులో లేరని అన్నారు. దీంతో అధికారులు పదెకరాల పంట కొనుగోలు చేయమని చెప్పడం దారుణమన్నారు. రెండు ఎకరాల్లో పండించిన పంట 55 బస్తాలు వస్తాయని, అయితే 50 బస్తాలు కొనుగోలు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. అందుకు ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్లమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్ నాయుడు, జి.తేజేశ్వరావు, ఎం.సంతు, వాసులు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాల నిర్మాణం వేగవంతం

**ప్రజాశక్తి - మెళియాపుట్టి**

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలు వేగవంతం చేయాలని టెక్కలి డిఎల్‌డిఒ అలివేలు మంగమ్మ ఆదేశించారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనసుపెట్టి పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చునని అన్నారు. సర్పంచ్‌లతో మాట్లాడి పనులు వేగవంతం చేసే విధంగా సిబ్బంది సహకరించాలన్నారు. మన గ్రామాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆలోచన గ్రామ ప్రజా ప్రతినిధులు గుర్తించాలన్నారు. మెళియాపుట్టి, జోడూరు, ఆంపురం, జాడుపల్లి ముకుందాపురం, వసుంధర, వెంకటాపురం గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రకుమారి, ఎపిడి మురళీకృష్ణ, ఎపిఒ రవి, ఇసి ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎల్‌డిఒ మంగమ్మ

## సొంత పార్టీ నేతలే అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

### పొందూరు సర్పంచ్ రేవతి ఆవేదన

**ప్రజాశక్తి - పొందూరు**

మేజర్ పంచాయతీ అభివృద్ధిని సొంత వైసిపి నేతలే అడ్డుకోవడంతో పాటు, తనను వ్యక్తిగతంగాను, కులం పేరుతో దూషిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పొందూరు సర్పంచ్ రేగడి లక్ష్మి ఆరోపణలు చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వైసిపి పార్టీకే చెందిన నేతలు గుడ్ల మోహనరావు, జరజాపు వెంకటరావు, కొన్న సత్తిబాబులు పంచాయతీ అభివృద్ధిని అడ్డుకోవడంతో పాటు మహిళ అనికూడా చూడకుండా తనపై లేనిపోని ప్రచారాలు చేస్తూ కులం పేరుతోను, వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని వాపోయారు. దీనిపై ఎస్‌పి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే పంచాయతీ వార్డు సభ్యులు గ్రామసభ సమావేశాలకు రాకుండా వీరు భయపెడుతున్నారని పేర్కొన్నారు. వేరే పార్టీలో నుంచి తరమివేస్తే తమ సొంత అవసరాల కోసం వైసిపిలోకి వచ్చిన కొందరు తనను ఇబ్బంది పెట్టి అభ్యంతకర, అసభ్యకర పదాజాలాలను ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులాలమైన మేము చేస్తేనే పరిపాలన అని, ఆమె ఎవరూ అని చెక్‌పవర్ రద్దు చేసి కుర్చీలో నుంచి దించేస్తామని నలుగురులో అభ్యంతకరంగా మాట్లాడుతుండడంతో ఒక మహిళగా ఆత్మాభిమానం చంపుకోలేక ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని వివరించారు. సామాజిక మాధ్యమాల్లోనూ తనపై తప్పుడుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల తనకు తెలియకుండా ఇన్‌ఛార్జి ఇఒగా పనిచేసిన వడగా జనార్ధన నుంచి ప్రస్తుత కార్యదర్శికి బాధ్యతలను అప్పగించే సమయంలో పంచాయతీ కార్యాలయానికి పోలీసులు ఎందుకు రావాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ విషయాన్ని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం దృష్టిలో పెట్టడంతో పాటు పార్టీ నేతల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. తనపై వ్యక్తిగత, కులంపేరుతో దూషించిన వీరిపై ఎస్‌పి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈమెతో పాటు ఉపసర్పంచ్ అనకాపల్లి గోవిందరావు ఉన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ రేవతి

## ఒక్క ఛాన్స్ అంటూ వెనక్కి...

**ప్రజాశక్తి - కంచిలి**

ఒక్కసారి ఛాన్స్ అంటూ వచ్చిన జగన్మోహన్‌రెడ్డిని నమ్మి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటిపడిందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ విమర్శించారు. మండలంలోని తలతంపరలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల వైసిపి పాలనలో జరుగుతున్న అరాచకాలు ఇవి అంటూ ప్రచారం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అన్ని సంస్థలను, రంగాలను ధ్వంసం చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం బంజిరి నారాయణపురం కొండ వద్ద కంకర తవ్వకాలను పరిశీలించారు. అనుమతులు లేకుండా కంకర తరలిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి మాదిన రామారావు, యూనిట్ ఇన్‌ఛార్జి మద్రిపాటి పూర్ణచంద్ర, వాసాల రమేష్‌రెడ్డి, తమరాల శోభన్‌బాబు, బొడ్డ రాంకుమార్, టి.వి.రమణ, బొడ్డ హరిబాబు, సనపల కామేష్ పాల్గొన్నారు.

**వజ్రపుకొత్తూరు :** జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రగతి అధోగతి పాలై అప్పుల ఆంధ్రాగా మారిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మండలంలోని బైపల్లిలో ఎంపిటిసి మాజీ సభ్యులు అమర నీలకంఠం, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చాణక్యల ఆధ్వర్యాన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను పోస్టర్ రూపంలో వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎస్.మోహనరావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శశిభూషణ్, బైపల్లి రామకృష్ణ, తామారు నగేష్, తెప్పల పాపారావు, బొంపల్లి శివ, పి.ప్రసన్న, మరడ దుర్యోధన, ఎ.ఉమామహేశ్వరరావు, ఎన్.సూర్యనారాయణ పాల్గొన్నారు.

కంచిలి : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్

వజ్రపుకొత్తూరు : ర్యాలీలో పాల్గొన్న శిరీష

## ఆధునిక గర్భధారణ పరిశోధనలపై వర్కుషాపు

**శ్రీకాకుళం అర్బన్ :** నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రెండో రోజు హైఎండ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఆధునిక గర్భధారణ పరిశోధనలు అన్న అంశంపై గైనకాలజిస్టు డాక్టర్ దానేటి శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. ఐవిఎఫ్, ఆధునిక గర్భధారణ విధానాల్లో వస్తున్న మార్పులను వివరించారు. రిచ్ టు అన్రిచ్ కార్యక్రమం ద్వారా జీవితకాలంలో బాల్యం నుంచి నేటి ఈ దశకు చేరుకున్నంత వరకు వివిధ దశల్లో ఎదుర్కొన్న అనేక అడ్డంకులను ఏ విధంగా ఎదుర్కొన్నారో అన్నది గుర్తుచేశారు. సైన్స్ పరిశోధనలు ద్వారా శాస్త్రవేత్తలు ఎంతో ఉన్నతిని సాధించారన్నారు. శ్రీకాకుళం ఆధునిక సాంకేతికతో తొలిసారిగా గైనకాలజీ రంగంలో తాను అనుసరించిన విధానాలను వివరించారు. అనంతరం బయో న్యూరో ఇన్ఫర్మేటిక్స్ నూతన పరిశోధనలను గురించి మేడూరి రామకృష్ణ, న్యూఢిల్లీ నుంచి విచ్చేసిన సైన్స్ కమ్యూనికేటర్ అపరాజిత మెహర మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.ప్రదీప్, కో-ఆర్డినేటర్ హరిత, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ శాంతీదేవి, అధ్యాపకులు పోలినాయుడు, రామారావు, రవిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గ్రేస్

### స్టడీ మెటీరియల్ తయారు చేయాలి

**బూర్జ :** మారిన పదో తరగతి ప్రశ్నపత్రం, ప్రశ్నల సరళి ప్రకారం ఉపాధ్యాయులు స్టడీ మెటీరియల్‌ను తయారు చేయాలని ఎపి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త పి.గ్రేస్ అన్నారు. మండలంలోని కొల్లివలస డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం బాలురు కళాశాలలో ఉపాధ్యాయులతో మంగళవారం సమీక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులలతో సరికొత్త ప్రశ్నపత్రం, ప్రశ్నల సరళిపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూక రామకృష్ణ పాల్గొన్నారు.

### మహాసభలకు రచయితల పయనం

**పలాస :** విజయవాడ పిబి సిద్ధార్థ డిగ్రీ కళాశాల సభా ప్రాంగణంలో ఈ నెల 23, 24 తేదీల్లో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ సభలకు పలాస రచయితలు పయనమవుతున్నారు. రచయితలు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, బమ్మిడి సుబ్బారావు, బూర్జి కోటేశ్వరరావు, గుమ్మడి సాంబమూర్తి ప్రతినిధులుగా హాజరవుతున్నట్లు కృష్ణమూర్తి తెలిపారు.

## ఇంధన పొదుపుపై అవగాహన

**ప్రజాశక్తి - కోటబొమ్మాళి**

ఇంధనం పొదుపుపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఇంధనం అంటే ఏమిటి, దానిని ఎలా పొదుపు చేయాలి, పెట్రోలియం ఉత్పత్తుల వంటి అంశాల విద్యార్థులకు వివరించారు. ఇంధన పొదుపుపై విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అకట్టుకున్నాయి. ఇంధన పరిపక్షణ, పొదుపుపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంతజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఇ, ఇఇ, ఎఇ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పైడి పోలినాయుడు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎంపిడిఒ ఫణీంద్రకుమార్

## ఇద్దరికి గాయాలు

**పలాస :** పలాస జాతీయ రహదారి కోసంగిపురం కూడలి వద్ద మంగళవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో మందస మండలం హరిపురానికి చెందిన పసుపురెడ్డి ఆనందరావు, జన్ని దాలయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. పలాస బ్యాంకులో పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై హరిపురం వైపు వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో దాలయ్య కాలు నుజ్జునుజ్జు కాగా, ఆనందరావు కాలు విరిగిపోయాయి. వెంటనే స్థానికులు వేరే వాహనంలో పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాశీబుగ్గ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న ఆనందరావు

మొక్కలు నాటుతున్న అటవీ అధికారులు

## మామిడిపల్లిలో జగనన్న పచ్చతోరణం

**ప్రజాశక్తి - సోంపేట**

మండలంలోని మామిడిపల్లిలో మంగళ వారం ఫారెస్టు అధికారుల ఆధ్వర్యాన జగనన్న పచ్చ తోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపడుతున్నామ ని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణా న్ని పరిరక్షించుకోగలమన్నారు. ప్రతిఒక్క రూ మొక్కలను నాటడం, సంరక్షించడం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాధవరావు, రైతు సంఘం అధ్యక్షుడు గోరకల లింగరాజు, ఫారెస్టు అధికారులు రాము, సారథి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

**రణస్థలం :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక హైస్కూల్ మైదానంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, నాయకులు, అభిమానులు పాల్గొవాలని కోరారు.

## ఎంబిఎ విద్యార్థులకు అభినందనలు

**ప్రజాశక్తి - టెక్కలి రూరల్**

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఎ కోర్సు చదువుతున్న రెండో ఏడాది విద్యార్థులకు ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం అభినందించారు. ఐఐఎం బిజినెస్ స్కూల్ ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన మేనేజ్‌మెంట్ ఈవెంట్లో భాగంగా 'పినాకిల్-2022' క్విజ్‌లో ప్రశాంత్ మొదటి బహుమతి, మేనేజ్‌మెంట్ గేమ్‌లో జె.దామోదర్, కె.వినీల, కె.హర్షిత, పి.తేజశ్వరి, ప్రీతిసేతియాలు తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ప్రతిభ కనపరచి బహుమతులు సాధించిన ఎంబిఎ విద్యార్థులకు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ ఫిన్సింగ్ స్కూల్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎంబిఎ హెబ్బుడి డాక్టర్ కె.వేణుగోపాల్, అధ్యాపకులు అభినందించారు.

ప్రశంసాపత్రాలను చూపిస్తున్న విద్యార్థులు, నాగేశ్వరరావు

మాట్లాడుతున్న ఎపిఎం ప్రసాదరావు

## లైవ్ స్టాక్ యూనిట్లకు రుణ సౌకర్యం

### ఎపిఎం ప్రసాదరావు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

లైవ్‌స్టాక్ యూనిట్లు వేంటెన్ గుర్తించి లబ్ధిదారులు వివరాలు అందించాలని వెలుగు ఎపిఎం ప్రసాదరావు గ్రామ సంఘ సహాయకులకు సూచించారు. వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘ సహాయకులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో లైవ్‌స్టాక్ సంబంధించి గొర్రె పిల్లలు వంద, పెరటి కోళ్లు వంద, ముర్రా జాతి చూడగీతలు వంద, హర్యానా చూడు ఆవులు వంద యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. వెంటనే లబ్ధిదారులను గుర్తించి వివరాలు ప్రాప్తికి రుణపత్రాలు తయారు చేసి ఇవ్వాలన్నారు. అలాగే ఇన్సూరెన్స్‌కు సంబంధించి ప్రతి బ్యాంకులో ఖాతాదారులు 18 నుంచి 55 ఏళ్ల మధ్యలో ఉన్న వారికి జిఎంజెజెబివై, ఎస్‌బివై కింద చెల్లించిన ప్రీమియం బ్యాంకు ఖాతా ప్రాప్తికి ఆ వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నాడు-నేడు స్కూళ్లకు సంబంధించి, మధ్యాహ్న భోజన పథకం, ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి ఉన్నతి రుణాలు, వారి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు, ఫొటోలలతో సహా లోన్ రిక్వెస్టు పెట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నతోడు, ఇళ్ల రుణాలు అర్హులకు అందించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎ.రామకృష్ణ, డి.మోహనరావు, కె.మోహిని, పి.విష్ణుబాబు, 35 గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సిఎం పుట్టినరోజు వేడుకలా?

తాతారావు యాదవ్

**పలాస:** ఒకనాడు దేశభక్తులు, స్వాతంత్ర సమరయోధులు, సామజిక సంస్కర్తల జయంతోత్సవాలు పాఠశాలల్లో నిర్వహించేవారని, దీనివల్ల విద్యార్థుల్లో నైతిక విలువలు పెరగడానికి దోహదపడుతుందని భావించేవారని, ఇప్పుడు సిఎం జన్మదిన ఉత్సవాలు పాఠశాలల్లో నిర్వహించడం ఎంతవరకు సబబని టిడిపి పార్లమెంటరీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు యాదవ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో అత్యంత అవినీతిపరుడు, రాజ్యాంగ వ్యవస్థలపై, కోర్టులపై నమ్మకం లేని ఫ్యాక్షనిస్టు ఆలోచనలతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్న వ్యక్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోమనడం ఆందోళనకరంగా ఉందన్నారు. నాడు-నేడు పాఠశాలల్లో విద్యార్థుల శాతం ఒక్క పాఠశాలలోనైనా పెరిగిందా? అని ప్రశ్నించారు. గతంలో కన్నా విద్యార్థుల సంఖ్య తగ్గినా మాట వాస్తవం కాదా? అన్నారు. పాఠశాలల విలీనం పేరుతో విద్యావ్యవస్థని భ్రష్టు పట్టించారని ఆరోపించారు.

మట్టి రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

గుంజిలోవలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయమని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావులు అన్నారు. గ్రామంలో నిర్మిస్తున్న మట్టి రోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. వర్షకాలం రోడ్డు పైనే నీరు నిల్వ ఉండిపోవడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నామని గ్రామస్తులు వారికి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అన్నెపు రామారావు, నాయకులు సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, నేతింటి సింహాచలం, మెట్ట సింహాచలం, జి.సూర్యప్రకాష్, ఎపిఒ జి.హరిప్రసాద్ పాల్గొన్నారు.

సరుకులను అందజేస్తున్న సభ్యులు

## 'మాతృమూర్తి' ఆపన్నహస్తం

**కవిటి:** మండలంలోని గుసిరిపుట్టుగకు చెందిన నిరుపేదరాలు గుసిరి లక్ష్మమ్మకు కుసుంపురానికి చెందిన మాతృమూర్తి యువజన సేవా సంఘం ఆపన్నహస్తం అందించింది. లక్ష్మమ్మ పరిస్థితి తెలుసుకున్న సభ్యులు మంగళవారం గ్రామానికి చేరుకుని అన్నపూర్ణ అమృతహస్తం పేరిట ఆమెకు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు (బియ్యం, కందిపప్పు, మంచినూనే, పంచదార, గోధుమ పిండి, బంగాళ దుంపలు, ఉల్లిపాయలు, టమాటా, పసుపుపొడి) అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నల్లాన నాగేశ్వర రావు, కార్యదర్శి సురేష్, సభ్యుల చలపతి, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

# జీవనియంత్రణ పద్ధతులు అవలంభించాలి

ప్రజాశక్తి- లావేరు

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రోజుకో రకం కొత్తరకం పురుగులు పంటలపై దాడి చేస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం జీవ నియంత్రణ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.విశాలాక్షి ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని తాళ్లవలసలో కొబ్బరి తోటలోని కొమ్మలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రసాయనిక మందులు విరివిగా ఉపయోగించడం వల్ల కొబ్బరిలో రూగోస్ తెల్లదోమ వంటి కొత్తరకం పురుగులు ఆ మందులకు నిరోధక శక్తిని పెంచుకుంటున్నాయని అన్నారు.

అందువల్ల ఎన్ని మందులు పిచికారీ చేసినా వాటిని నియంత్రించలేకపోతున్నామని అన్నారు. రైతులు ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా జీవ నియంత్రణ పద్ధతులపై

లావేరు : తెగులు సోకిన కొబ్బరి రేకులను పరిశీలిస్తున్న విశాలాక్షి

అవగాహన పెంచుకోవాలని సూచించారు. కొబ్బరిలో రూగోస్ తెల్లదోమ ప్రభావం ఇంకా పలుచోట్ల కనిపిస్తుందని, దీని నివారణకు ఐసీరియా ఫ్యూమోసెరేషియా జీవశిలీంధ్రాన్ని లీటరు నీటికి ఐదు గ్రాములు చొప్పున పిచికారీ చేయాలని అన్నారు. అనంతరం అదే గ్రామంలోని కొబ్బరి తోటల్లో ఐసీరియా పిచికారీపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. కొబ్బరిలో తెల్లదోమ నియంత్రణకు దోహదపడే ఎన్.కార్సియా వంటి పరాన్నజీవులను లావేరు, రణస్థలం మండలంలోని కొబ్బరితోటలో విడుదల చేశామని, వాటి ప్రభావం ఆశాజనకంగా ఉందని పేర్కొన్నారు. అవసరమైన రైతులు తమను సంప్రదించవచ్చునని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ ఆర్.హరిబాబు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్తలు పి.తవిటినాయుడు ఆర్.కృష్ణ, రైతు ఐ.సత్యనారాయణ పాల్గొన్నారు.

**రణస్థలం:** మొక్కజొన్నపంటలో సమస్యాత్మక కత్తెర పురుగు నివారణకు పలుమార్లు రసాయనిక పురుగు మందులను పిచికారీ చేయడంతో రైతులపై ఆర్థికభారం పెరుగుతుందనిశాస్త్రవేత్త డాక్టర్ ఎం.విశాలాక్షి అన్నారు. మండలంలోనినగరపాలెం, ఉప్పివలస, వెంకటరావుపేట గ్రామాల్లోని మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం మొక్కజొన్న విత్తిన వారం రోజుల నుంచి కత్తెరపురుగు, రెక్కల పురుగు నివారణపై అవగాహన కల్పించారు.

## బాలకృష్ణాపురంలో గడప గడపకు...

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

లబ్ధిదారుల ఇంటి వద్దకే నేరుగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బాలకృష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కూడిన పోస్టర్లను ఇంటింటికీ అందజేశారు.

పోస్టర్‌ను అందజేస్తున్న విజయ

ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎవ్వరూ అమలు చేయని సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సీడ్ ఎపి చైర్మన్ శాడిశ్యాం ప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు దుక్క లోకేశ్వరరెడ్డి, సల్ల సుగుణ, బోర పుష్ప, పైలా దేవదాస్‌రెడ్డి, ఉప్పడ నారాయణమ్మ, ఉప్పడ రాజారెడ్డి, కరంగి మోహనరావు, దక్కత నూకయ్య, బలివాడ ప్రకాష్‌పట్నాయక్, పిట్ట మామయ్య, బతకల మోహన్‌దాస్, కాళ్ల నారాయణ పాల్గొన్నారు.

## 'ఉపాధి'పై సమీక్ష

మాట్లాడుతున్న ఎపిడి మురళీకృష్ణ

**మెళియాపుట్టి :** ప్రతి గ్రామ పంచాయతీలోనూ మందికి తగ్గకుండా ఉపాధి హామీ కూలీలను పనిలో పెట్టే బాధ్యత సిబ్బందేనని టెక్కలి ఎపిడి మురళీకృష్ణ అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ పనులు చేపట్టాలన్నారు. పనికి దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ జాబ్‌కార్డులు అందజేసి పని కల్పించాలన్నారు. వ్యవసాయ పనులు చేస్తున్న గ్రామాల్లో ఖాళీగా ఉన్న వారికి పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ తెంబూరు రవి, ఇసి ఆదినారాయణరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని పలాసపురం, బారువ, శాసనం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు మంగళవారం పరిశీలించారు. తహశీల్దార్ రమేష్, ఎఒ నరసింహమూర్తి, సిబ్బంది వేర్వేరుగా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ హమాలీ, రవాణా, ధాన్యం సంచులు మొత్తం ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ధాన్యం ఆర్‌బికె కేంద్రాలకు చేర్చిన తర్వాత రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ అవుతాయన్నారు. రైతులు ప్రయాసలు పడకుండా ఆర్‌బికె కేంద్రాల వద్దకు ధాన్యం పంపించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు నారాయణరావు, ప్రియాంక, రాజేష్, డి.శంకరరావు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**కంచిలి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల కోడలు వద్ద నూతనంగా నిర్మించనున్న హైజీనిక్ టాయిలెట్ సిస్టమ్ పనులకు ఎంపిపి దేవదాస్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.5 లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు గుమ్మడి రాందాస్, వైసిపి మండల అధ్యక్షుడు వజ మృత్యుంజయం, సర్పంచ్ కొనపల సురేష్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ భాస్కరరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి దేవదాస్‌రెడ్డి

## ఆర్థికసాయం అందజేత

**సంతబొమ్మాళి:** సంతబొమ్మాళి యువజన సంఘం ప్రతినిధి అట్టాడ సాయికుమార్ రూ.పది వేలు ఆర్థిక సాయం అందజేశారు. నరసన్నపేట బొడ్డవలస వీధికి చెందిన తోటజయలక్ష్మి కుమార్తె హిమరాజేశ్వరి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. ఆపరేషన్‌కు ఆర్థికస్థోమత లేకపోవడంతో దాతల కోసం ఎదురు చూస్తున్నారు. సాయికుమార్ స్పందించి తన స్నేహితులు సహాయంతో కొంత డబ్బులను పోగుచేసి చిన్నారి తల్లికి మంగళవారం అందజేశారు. బాలు, వివేక్ పాల్గొన్నారు.

**పలాస :** కాశీబుగ్గకు చెందిన దడ్డు సింహాచలం ఇటీవల సంభవించిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులకు కనకదుర్గ ఆటో యూనియన్ ఆధ్వర్యాన రూ.18,700 ఆర్థికసాయం మంగళవారం అందజేశారు. అలాగే కాశీబుగ్గకు చెందిన ఆటోడ్రైవర్ కటారి సాంబ ఇటీవల సంభవించిన ప్రమాదంలో గాయపడ్డాడు. ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పలాస ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కనకదుర్గ ఆటో యూనియన్ అధ్యక్షులు, వైస్‌చైర్మన్ బోర కృష్ణారావు, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, రంగ రమణ, రవిఈశ్వర్‌రెడ్డి, మధు, సురేష్, వినోద్ పాల్గొన్నారు.

కొత్తూరు : ఆర్థికసాయం అందజేస్తున్న ఎంజిఆర్ సభ్యులు

**కొత్తూరు :** కొత్తూరు రామాలయం వద్ద నిర్వహించిన నియోజకవర్గ దళిత డప్పు కళాకారుల జిల్లా మహాసభలో సామాజిక వేత్త, టిడిపి నాయకులు మామిడి గోవిందరావు యువసేన సభ్యులు కళాకారులకు రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వంబరవిల్లి ప్రతాప్‌కుమార్, పిండి రామారావు, యర్లంకి తిరుపతిరావు, కుంచాడ సంతోష్ కుమార్, గణేష్, జగజ్జీవనరావ్ పాల్గొన్నారు.

## రేపు ప్రజావేదిక

ప్రజాశక్తి- పోలాకి

ఈ నెల 22న సామాజిక తనిఖీల్లో భాగంగా ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం 2020 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు చేపట్టిన పనులు, కూలీలకు చెల్లించిన కూలి, మెటీరియల్ సామగ్రి ఖర్చు, ఎన్‌పిఎం, మండల ప్రజా పరిషత్ ద్వారా వేసే రహదారులు, నిర్వహించిన పనులపై 25-11-22 నుంచి 20-12-22 వరకు సామాజిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ప్రజావేదికకు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొవాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**ఆమదాలవలస :** పురపాలక సంఘం పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. 14వ వార్డు ఐ.జె.నాయుడు కాలనీలో ఎస్ఎస్ 30, ఎస్ఎస్ 97 ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలోని విద్యుత్ స్తంభాలు మార్పు, లైన్ల మరమ్మతులు కారణంగా ఉదయం పది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు గమనించి విద్యుత్‌శాఖ సిబ్బంది సహకరించాలని కోరారు.

## నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

**నౌపడ :** సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడు పేటలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రి ఆధ్వర్యాన ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎటువంటి కంటి సమస్యలున్నా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## విద్యార్థికి అభినందనలు

**టెక్కలి :** టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి గురుబెల్లి తిరుమలరావు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థికి మంగళవారం అభినందించారు. ఈ నెల 23 నుంచి జనవరి 2 వరకు కేరళ రాష్ట్రం క్యాలికేట్ యూనివర్సిటీలో నిర్వహించుకున్న ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థి తిరుమలరావు ఎంపికకు కృషి చేసిన కళాశాల పీడీ పి.సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ లోక్పాల్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో పాల్గొన్న సంఘ సభ్యులు

## ముగ్గుల పోటీలకు స్పందన

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గంలో స్థాయిలో మంగళవారం నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు స్పందన లభించింది. మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యాన మంగళవారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు మాట్లాడుతూ ముగ్గుల పోటీలతో పాటు మ్యూజికల్ చైర్స్, పాటల పోటీల్లో స్వచ్ఛందంగా పాల్గొరని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా, చేయూత, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, గోరుముద్ద పథకాలు అమలు చేస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులకు నాడు-నేడు కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి బొడ్డేపల్లి వేణమ్మ, కోశాధికారి రేణుక, మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాము

## సమస్యలపై సమిష్టిగా పోరాడుదాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

విలేకరుల సమస్యలపై సమిష్టిగా పోరాడుదామని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పైడి రాము అన్నారు. పట్టణంలోని సీతారామ కళ్యాణ మండపంలో మంగళవారం ప్రెస్‌క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి స్థల సేకరణ, అలాగే ప్రభుత్వం నుంచి విలేకరులకు రావాల్సిన రాయితీలతో కూడిన అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. విలేకరుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు సనపల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి.ప్రసాదరావు, పాత్రుని రామ్మోహనరావు, దుంపల నందికేశ్వరరావు, పొన్నాడ రాము, పేడాడ పూర్ణచంద్రరావు, ధవళ శ్రీనివాసరావు, కంచరాపు హరిబాబు, రెడ్డి తౌడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్యదర్శి వెంకటరావు

## లచ్చయ్యపేటలో గ్రామసభ

**పొందూరు:** మండలంలోని తాడివలస పంచాయతీ లచ్చయ్యపేటలో సర్పంచ్ తమ్మినైన మణెమ్మ అధ్యక్షతన మంగళవారం పంచాయతీ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో విద్యుద్దీపాలు, రోడ్ల కల్పన, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ వంటి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్యదర్శి బి.వెంకట రావు, వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బస్సులు ప్రారంభం

**టెక్కలి :** టెక్కలి ఆర్‌టిసి డిపో నుంచి నూతనంగా రెండో బస్సు సర్వీసులను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. టెక్కలి నుంచి విజయవాడకు సర్వీస్‌లను కొనసాగిస్తామని డిపో మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బస్సు సర్వీసులపై దువ్వాడ మేనేజర్‌ని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది బి.జి.కె.మూర్తి, నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయం

మధుకేశవరావు

**వజ్రపుకొత్తూరు :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏటా రైతు భరోసా కింద రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ ఏడాది రబీ పంట రుణాలను వజ్రపుకొత్తూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా అందిస్తున్నామని అన్నారు. రైతులకు అవసరమైన పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, మార్టిగేజ్ రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రుణాలు అవసరమైన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, 1బి, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పిఎసిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.